---

కృష్ణా ద్వారకా వాసా ......

అఖిల చరాచర జగజ్జాలముల అనాది ఆత్మల సాక్షిగా

అంతట నీవే ఉండీ లేవను ఉజ్వల బావంబు ఊపిరిగా

నింగి నేల నీరు నిప్పు గాలి కలయికల కాపరిగా

నీ ఆటే ఆటగ మాటే పాటగ సృష్టి స్తితి లయ విన్యాస లయల

ఆవల నీవల అలరారే నీ లలితామృత రస లహరుల లీల లీలా కృష్ణా చూపరా..అమ్మకు చూపరా..

వెన్న తిన్న ఆనోటనే మన్ను తింటివట నోరు చూపరాయని

తరిమిన తల్లికి పట్టుబడి భక్తి పాశముల కట్టుబడి

వన్ను మిన్ను వెన్ను దన్ను అన్నీ నేనే చూడమ్మాయని

ఆని అమ్మకు అన్ని లోకాలు అవలీలగ చూపిన ఆ లీలా లీలా కృష్ణా చూపరా..అమ్మకు చూపరా..

చీరలెత్తుకొని చిటారుకొమ్మను కూర్చొని చేతులు ఎత్తి మొక్కమని

గోపికాచిత్తహారుడవై చిద చిత్తుల తత్వము చెప్పితివి కదా

మైత్రీ బంధం మధుర మధురమరి చటుకునాటుకులనారగించి

పైపొరలు తొలగించి మోక్షమిచ్చు పైవాడిని నేనని చాటితివి గదా

పదహారు వేల భామలతో పరువాల అష్ట భార్యలతో కూడినా తస్కలిత బ్రహ్మచారివే కదా

అందుకు చిహ్నంగానే శిరమున ధరించినావట నెమలి పించము

బంతాగాలని చాటడానికే చేస్తావటగా వేణుగానము

నువ్వే నేనని పార్థసారదిగ చూపినావుగా విశ్వరూపము

అడుగు అడుగులో ఆత్మ తత్వమును ప్రబోదించిన పరమ గురు

లీలా లీలా కృష్ణా చూపరా..అమ్మకు మోక్షమునీయరా



Contributed By: Narayana Swamy